క్లుప్తంగా

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

హన్మకొండ: వరంగల్‌లోని పలు ప్రాంతాల్లో ఈ నెల 6న విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగనుందని ఎన్పీడీసీఎల్ వరంగల్ టౌన్ డీఈ ఎస్.మల్లికార్జున్ తెలిపారు. మట్టెవాడ, గోపాలస్వామి టెంపుల్, ఎల్లంబజార్, శివనగర్, ఎ.ఎస్.రెడ్డి నగర్ ప్రాంతాల్లో ఉదయం 8 నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆయన ఒక ప్రకటనలో వివరించారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

327 రీజినల్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సతీశ్‌కుమార్



హన్మకొండ: టీఎస్ ఈఈయూ–327 హనుమకొండ రీజినల్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సి.హెచ్.సతీశ్‌కుమార్‌ను నియమించినట్లు ఆ యూనియన్ రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఇనుగాల శ్రీధర్ తెలిపారు. ఎన్పీడీసీఎల్ హనుమకొండ టౌన్ డివిజన్ కార్యాలయంలో ఆర్టిజన్ గ్రేడ్–2గా పని చేస్తున్న చింతలపూడి సతీష్‌కుమార్‌ను రీజినల్ సెక్రటరీగా నియమించినట్లు ఆయన ఒక ప్రకటనలో వివరించారు. బుధవారం హనుమకొండ వడ్డెపల్లిరోడ్‌లోని యూనియన్ కార్యాలయంలో సతీష్‌కుమార్‌కు నియామకపత్రం అందించారు.

అదుపుతప్పి ఆయిల్ ట్యాంకర్ బోల్తా



కాజీపేట అర్బన్ : అదుపుతప్పి ఆయిల్ ట్యాంకర్ బోల్తా పడిన సంఘటన బుధవారం 44వ డివిజన్ పరిధిలోని అమ్మవారిపేట ప్రాంతంలో చోటు చేసుకుంది. స్థానికులు, ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం. ఉర్సు గుట్ట నుంచి హైదరాబాద్‌కు వెళ్తున్న పాంఆయిల్ ట్యాంకర్ ఉర్సు గుట్ట నుంచి ఖమ్మం బైపాస్ రోడ్డు మీదుగా అమ్మవారిపేటకు చేరుకునే తరుణంలో మూల మలుపు వద్ద అదుపుతప్పింది. ఆ సమయంలో ఎలాంటి వాహనాలు రాకపోవడంతో పెను ప్రమాదం తప్పింది.

బండి సంజయ్‌ని కలిసిన జిల్లా నేతలు



వరంగల్ : కరీంనగర్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి గెలుపొందిన బండి సంజయ్‌ను వరంగల్ జిల్లా బీజేపీ నేతలు బుధవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కలిసిన వారిలో వరంగల్ బీజేపీ ఉపాధ్యక్షుడు కనుకుంట్ల రంజిత్ కుమార్, ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు గోకె వెంకటేష్, పార్టీ సీనియర్ నాయకులు గాదె రవీందర్, సాయిలు తదితరులు ఉన్నారు.

రాజకీయ ఆర్థిక సాధికారతపై ఉద్యమిద్దాం



న్యూశాయంపేట : మహిళా సమాఖ్య ఆవిర్భావ దినోత్సవ స్ఫూర్తితో మహిళా, రాజకీయ, ఆర్థిక సాధికారతకు ఉద్యమించాలని భారత మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.జ్యోతి పిలుపునిచ్చారు. బుధవారం హనుమకొండ బాలసముద్రంలోని కార్యాలయంలో మంచాల రమాదేవి అధ్యక్షతన జరిగిన భారత మహిళా సమాఖ్య 70వ ఆవిర్భావ సదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. మహిళల హక్కుల సాధనకై నిరంతరం ఉద్యమాలు పోరాటాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో జి.లలిత, తిరుమల, అమీనా, పుష్ప, లత, పద్మ, లక్ష్మి పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఐనవోలు : మండల కేంద్రంతోపాటు వెంకటాపూర్, కొండపర్తి సబ్‌స్టేషన్ పరిధిలో చెట్టు కొమ్మల తొలగింపు, 11 కేవీ లైన్ మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ పద్మ బుధవారం ప్రకటనలో తెలిపారు. ఐనవోలులో వ్యవసాయ బావులు, ముల్కలగూడెం, నర్సింహులగూడెం, నాగపురం గృహ అవసరాలు, వ్యవసాయ బావులకు ఉదయం 8 గంటల నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

పర్యావరణాన్ని కాపాడుకోవాలి

- ది నేషనల్ కన్జ్యూమర్ రైట్స్ కమిషన్ నేషనల్ జాయింట్ సెక్రటరీ అనితారెడ్డి



మామునూరు: రాతికోటలో పర్యావరణం పరిరక్షణపై అవగాహన కల్పిస్తున్న ఎన్‌సీసీ కేడెట్లు

హన్మకొండ: పర్యావరణాన్ని కాపాడుకోకపోతే భవిష్యత్‌లో జీవించడం కష్టమవుతుందని అనురాగ్ హెల్పింగ్ సొసైటీ చైర్‌పర్సన్, ది నేషనల్ కన్జ్యూమర్ రైట్స్ కమిషన్ నేషనల్ జాయింట్ సెక్రటరీ కరుకాల అనితారెడ్డి అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం హనుమకొండ కేఎల్ఎన్ రెడ్డి కాలనీలోని స్వధార్ ఆశ్రమంలో పర్యావరణ పరిరక్షణలో మానవపాత్ర అంశంపై వ్యాసరచన, ఉపన్యాసపోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా అనితారెడ్డి మాట్లాడుతూ మన జీవన విధానాలతో పర్యావరణం కాలుష్యమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ చెట్లను, వివిధ జీవ జాతులను పరిరక్షించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. స్వధార్ నిర్వాహకురాలు శైలజ పాల్గొన్నారు.

పర్యావరణ సమతుల్యతకు మొక్కలు ప్రధానం

కాళోజీ సెంటర్ : రోజురోజుకు పెరుగుతున్న పట్టణీకరణతో పర్యావరణ దెబ్బతింటుందని, పర్యావరణ సమతుల్యతకు మొక్కల పెంపకం ప్రధానమని జాతీయ పర్యావరణ ద్రోణాచార్య అవార్డు గ్రహీత టీ.వీ అశోక్‌కుమార్ అన్నారు. బుధవారం ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా ఆత్మీయ హెల్పింగ్ సొసైటీ ఆధ్వర్యంలో శాయంపేట లెక్చరర్స్ కాలనీలో విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి మొక్కలు నాటారు. ఉపేందర్‌రెడ్డి, రమాదేవి, వెంకటగిరి, నిమ్మల శ్రీనివాస్, వనపర్తి పద్మావతి, చంద్రశేఖర్, పాల్గొన్నారు.

విద్యారణ్యపురి : పర్యావరణ పరిరక్షణ అనేది అందరి బాధ్యత అని సైకిల్ వాకర్స్ అసోసియేషన్ హనుమకొండ అధ్యక్షుడు, యోగా గురువు జంగా గోపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం హనుమకొండలోని పబ్లిక్‌గార్డెన్‌లోని నేరెళ్ల వేణుమాధవ్ ప్రాంగణంలో వాకర్స్, యోగా సభ్యుల ఆధ్వర్యంలో పర్యావరణ దినోత్సవాన్ని నిర్వహించారు. గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ పర్యావరణానికి విరివిరిగా మొక్కలు నాటాలన్నారు.సైకిల్ వాకర్స్ అసోసియేషన్ బాధ్యులు డాక్టర్ సాయి గుప్తా, పి.అనంతు పాల్గొన్నారు.

ఎన్‌సీసీ ఆర్మీ కేడెట్స్ ర్యాలీ

కేయూ క్యాంపస్ : హనుమకొండలోని యూనివర్సిటీ ఆర్ట్స్‌అండ్ సైన్స్ కళాశాలలో బుధవారం ఎన్‌సీసీ ఆర్మీ కేడెట్స్ ర్యాలీ నిర్వహించారు. టైడ్ టర్నర్స్ ప్లాస్టిక్ చాలెంజ్ కార్యక్రమాన్ని ఈ ర్యాలీ ఆర్ట్స్ కళాశాల నుంచి ప్రారంభమై కలెక్టరేట్ వరకు అక్కడి నుంచి అదాలత్ మళ్లీ అక్కడి నుంచి ఆర్ట్స్ కళాశాల వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ఎన్‌సీసీ అధికారి లెఫ్టినెంట్ డాక్టర్ స్వామి, ఎన్‌సీసీ పదో బెటాలియన్ కేడెట్స్ ఎస్‌యూఓ రాజ్‌కుమార్, భావన, ప్రవీణ్, నితిన్, కిరణ్, అనూష, స్రవంతి, బాబా, తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

మామునూరు : పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని ఎన్‌సీసీ 8వ బాలికల బెటాలియన్ వరంగల్ క్యాంప్ కమాండెంట్ రవీంద్రకుమార్ రవి అన్నారు. ఖిలావరంగల్ మండలం మామునూరు జవహర్ నవోదయ విద్యాలయం ప్రాంగణంలో బెటాలియన్ డిప్యూటీ కమాండెంట్ రేవతి ప్రభాకరన్ ఆధ్వర్యంలో ఈనెల 1 నుంచి 10 వరకు జరగనున్న ఎన్‌సీసీ కేడెట్ల శిక్షణ శిబిరం బుధవారం ఐదో రోజుకు చేరింది. చారిత్రక ప్రసిద్ధి చెందిన ఖిలావరంగల్ కోటను ఎన్‌సీసీ కేడెట్లు సందర్శించారు. తర్వాత కాకతీయుల నిర్మాణాలు, శిల్పాల విశిష్టతను కోట గైడ్ రవియాదవ్‌ను అడిగి తెలుసుకున్నారు. అంతకు ముందుగా పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపట్టారు. రాతికోటపై పేరుకపోయిన చెత్త చెదారంను తొలగించారు. కార్యక్రమంలో జీసీఐ సుజిత దేవి, గాయత్రి, ధర్మారావు, పాల్గొన్నారు.



హసన్‌పర్తి: మొక్క నాటుతున్న కార్పొరేటర్ సునీల్

ఖిలా వరంగల్ : విరివిగా మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకుందామని స్థానిక కార్పొరేటర్ మరుపల్లి రవి పిలుపునిచ్చారు. బుధవారం వరంగల్ కరీమాబాద్‌లోని పద్మశాలి సంఘం ప్రాంగణంలో సంఘ ప్రతినిధులతో కలిసి ఆయన మొక్కలు నాటారు. కార్యక్రమంలో దీక్షిత్, గౌతమ్, కుమార్, రామ్, నాగరాజు,స్వరూప,తదితరులు పాల్గొన్నారు

కాజీపేట : ప్రతి ఒక్కరూ నాలుగు మొక్కలు నాటి ప్రకృతిని పరిరక్షించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కవిత అన్నారు. 62వ డివిజన్ ప్రశాంత్‌నగర్ కాలనీలో బుధవారం అంగన్‌వాడీ కేంద్రంలో లాభోక్తాలు తల్లులు, పిల్లలతో కలిసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో టీచర్ సునీత, పాల్గొన్నారు.

కాలుష్యంతోనే వాతావరణంలో మార్పు

హసన్‌పర్తి : రోజురోజుకు వాహనాల ద్వారా వెలువడుతున్న కాలుష్యం వల్ల ఉష్ణోగ్రత పెరిగిపోతోందని కార్పొరేటర్ సిరంగి సునీల్ అన్నారు.. సీనియర్స్‌సిటీజన్ వెల్ఫేర్ అసోసియేషన్, గోపాలపురం ఆధ్వర్యంలో బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పర్యావరణవేత్త కజాంపురం దామోదర్ మాట్లాడారు. కార్యక్రమంలో సీనియర్ సిటీజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి తేరాల యుగంధర్, సభ్యులు పాల్గొన్నారు. సుజాత విద్యానికేతన్ పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ప్రధానోపాధ్యాయుడు రాంబాబు, లక్ష్మీనారాయణ, పాల్గొన్నారు.



న్యూశాయంపేట : మాట్లాడుతున్న సుధీర్‌కుమార్

ప్లాస్టిక్‌రహిత సమాజాన్ని నిర్మించాలి

రామన్నపేట : ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించాలని ఎల్‌బీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అరుణ డీహెచ్ రావు తెలిపారు. పర్యావరణ పరిరక్షణ దినోత్సవంలో భాగంగా బుధవారం నగరంలోని ఎల్‌బీ కళాశాల ఎన్‌సీసీ ఆర్మీ పదో బెటాలియన్ ఆధ్వర్యంలో 'టైడ్ టర్నర్స్ ప్లాస్టిక్ ఛాలెంజెస్' అనే కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. భద్రకాళీ చెరువు ప్రాంతంలో ప్లాస్టిక్ రహిత సమాజం నిర్మాణం కోసం నిర్వహించి, చెరువుకట్ట, మత్తడి ప్రాంతాన్ని శుభ్రం చేసినట్లు తెలిపారు. 10వ బెటాలియన్ ఆర్మీ అధికారులు సందీప్, ఎం.సదానందం, సంతోషి, జూనియర్ అండ్ ఆఫీసర్ కళ్యాణం, రజిని, శృతి, తిలక్, రాజేష్, విద్య, నాసీం, పాల్గొన్నారు.

కాజీపేట రూరల్ : ప్రపంచ పర్యావరణ దినోత్సవంను పురస్కరించుకొని కాజీపేట రైల్వే స్టేషన్ ప్రాంగణంలో, స్టేషన్ బయట ర్యాలీ నిర్వహించి, ప్లాస్టిక్ వాడకం నిషేదంపై నినాదాలు చేస్తూ ప్రయాణికులతో ముఖాముఖి మాట్లాడి ప్లాస్టిక్ వాడకాన్ని నిషేదించాలని అవగాహన కల్పించి కరపత్రాలను పంపిణీ చేశారు. స్టేషన్ బయట మొక్కలు నాటినట్లు కాజీపేట రైల్వే చీఫ్ హెల్త్ ఇన్‌స్పెక్టర్ రాజేష్ తెలిపారు. సికింద్రాబాద్ రైల్వే డిప్యూటీ సీసీఎం జనరల్ పి.భాస్కర్‌రెడ్డి, కాజీపేట ఏడీఈఎన్ నార్త్ ఎం.ఆర్.కె. రాజు, సీటీఐ జనరల్ విజయ్‌కుమార్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రవీందర్, పాల్గొన్నారు.

కాశిబుగ్గ : పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత అని వరంగల్ రైల్వే స్టేషన్ మేనేజర్ బాలరాజు అన్నారు. బుధవారం వరంగల్ రైల్వే స్టేషన్ ప్లాట్‌ఫాంలలో పర్యావరణ పరిరక్షణపై ర్యాలీ నిర్వహించి ప్రయాణికులకు అవగాహన కల్పించి స్టేషన్ పరిసరాల్లో మొక్కలు నాటారు. కార్యక్రమంలో హెల్త్ ఇన్‌స్పెక్టర్ మధు, ఆర్‌పీ ఎస్సై వెంకటేశ్వర్లు, సీసీఐ విల్సన్, సీటీఐ రాజేంద్రప్రసాద్, వరంగల్ రైల్వే అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



హన్మకొండ: విజేతలకు బహుమతులు అందిస్తున్న అనితారెడ్డి



కాళోజీ సెంటర్: మొక్క నాటుతున్న అశోక్‌కుమార్



కాశిబుగ్గ : మొక్క నాటి నీరు పోస్తున్న రైల్వే అధికారులు



కాజీపేట రూరల్ : స్టేషన్‌లో ప్రతిజ్ఞ చేస్తున్న రైల్వే అధికారులు

వరంగల్ అర్బన్ : పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఐటీసీ–వావ్ ఫీల్డ్ కోఆర్డినేటర్ పవన్, సానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీను అన్నారు. మహానగర పాలక సంస్థ, ఐటీసీ–వావ్, ఈ శ్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 59వ డివిజన్ భవాని నగర్ కాలనీలో కాలనీ కమిటీ సభ్యులతో ర్యాలీ నిర్వహించి కమిటీ హాల్‌లో మొక్కలు నాటారు.

న్యూశాయంపేట : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని భారత వికసిత్ పరిషత్ ఓరుగల్లు అధ్యక్షుడు డాక్టర్ సుధీర్‌కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం ఏర్పాటు చేసిన సదస్సులో పాల్గొని ప్రసంగించారు. కార్యదర్శి కే.సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు అగర్వాల్, గోవిందరాజులు, రామారావు, మనోహర్, వివేకానంద ప్రసాద్, కృష్ణవేణి, రామన్న, బీఎన్‌రెడ్డి పాల్గొన్నారు.



విద్యారణ్యపురి: పబ్లిక్‌గార్డెన్‌లో పర్యావరణంపై ప్లకార్డులతో ప్రదర్శన నిర్వహిస్తున్న గోపాల్‌రెడ్డి



కాజీపేట : మొక్క నాటుతున్న మహిళలు



రామన్నపేట : భద్రకాళీ చెరువు మత్తడి ప్రాంతంలో ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరిస్తున్న ఎన్‌సీసీ కేడెట్లు



కేయూ క్యాంపస్: ర్యాలీలో పాల్గొన్న ఎన్‌సీసీ కేడెట్స్

పాఠశాలపై చర్యలు తీసుకోవాలి



విద్యారణ్యపురి: ప్రభుత్వ నియమ నిబంధనలను పాటించని హనుమకొండ జిల్లా పరిధిలోని ఓ ప్రైవేట్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేశ్ అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా విద్యాశాఖాధికారి దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. కార్యక్రమంలో ఏబీఎస్ఎఫ్ బాధ్యులు ప్రసాద్, రఘు, శ్రీధర్, మురళీకృష్ణ, రవీందర్, రాజు, రాజేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన చండీ హోమం



కాజీపేట: కాజీపేట స్వయంభూ శ్రీశ్వేతార్క మూల గణపతి దివ్య క్షేత్రంలో బుధవారం చండీహోమం నిర్వహించారు. ఆలయ వైదిక కార్యక్రమాల నిర్వాహకులు అయినవోలు రాధాకృష్ణ శర్మ ఆధ్వర్యంలో హోమం జరిపించారు. భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు అన్నదానం చేశారు. హోమంలో ప్రశాంత్ శర్మ, రోహిత్ ఉపాధ్యాయ, డాక్టర్ కుమారస్వామి, సీనమ్మ, మణిదీప్, రవి, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

నీట్ ఫలితాల్లో రెజోనెన్స్ విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న రాజిరెడ్డి, డైరెక్టర్లు

హన్మకొండ: నీట్ ఫలితాల్లో హనుమకొండలోని రెజోనెన్స్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. జాతీయ స్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించారని రెజోనెన్స్ విద్యాసంస్థల చైర్మన్ లెక్కల రాజిరెడ్డి తెలిపారు. తమ కళాశాలకు చెందిన సీహెచ్.ప్రజ్వల 720 మార్కులకు గాను 665 మార్కులు సాధించారని, కె.ఆకాంక్ష 651, సి.హెచ్.సాయి 644, బి.నర్సింహారెడ్డి 631, జి.సాయి పవన్ 617, బి.నక్షత్ర 600 మార్కులు సాధించారని వివరించారు. 26 మందికి 500లకు పైగా మార్కులు సాధించారని తెలిపారు. వీరికి వైద్య విద్యలో ఉచిత ప్రవేశాలు సాధించనున్నారన్నారు. బుధవారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రతిభ కనబరించిన విద్యార్థులను చైర్మన్, డైరెక్టర్లు అభినందించారు. డైరెక్టర్లు లెక్కల మహేందర్‌రెడ్డి, మాదిరెడ్డి దేవేందర్‌రెడ్డి, సీఏఓ లెక్కల రమ్య పాల్గొన్నారు.

విజేతలకు బహుమతుల ప్రదానం

హన్మకొండ అర్బన్ : ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని యునైటెడ్ ఫోరం ఫర్ ఎన్విరాన్మెంటల్ ప్రొటెక్షన్, ఓరుగల్లు వైల్డ్‌లైఫ్ సొసైటీ వారు నిర్వహించిన ప్రతిభా పాటకపోటీల్లో విజేతలకు జిల్లా రెవెన్యూ అధికారి వై.వీ గణేశ్ చేతుల మీదుగా సర్టిఫికెట్లు, బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం యూఎఫ్ఈపీ సభ్యులతో కలిసి పబ్లిక్ గార్డెన్‌లో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతిజ్ఞ చేయించారు. ఈ పోటీల్లో మినీ కవితల సీనియర్స్ విభాగంలో రావుల కిరణ్మయి, అరుణ కీర్తి, అన్వర్, జూనియర్ విభాగంలో కె.అక్షిత, ఉదయ్, ఎకో ఇన్నోవేషన్స్ విభాగంలో హిమబిందు, సంగీత మాధురి, స్పెషల్ బహుమతులు కుమార్ శ్రీ వత్స, షేక్ నోమల్‌కు అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో యూఎఫ్ఈపీ కాజీపేట అధ్యక్షుడు పురుషోత్తం, సభ్యులు శ్రవణ్‌కుమార్, పొట్లపల్లి వీరభద్రరావు, నరేష్, వకుళాభరణం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



విజేతలకు సర్టిఫికెట్లు, బహుమతులు అందజేస్తున్న డీఆర్ఓ వై.వీ గణేశ్

పాలిసెట్‌లో శ్రీచైతన్య విద్యార్థి ప్రతిభ



సాయిచంద్రను సన్మానించిన యాజమాన్యం

వరంగల్: వరంగల్ ఎల్‌బీ నగర్‌లోని శ్రీచైతన్య పాఠశాలకు చెందిన వెల్దండి సాయిచంద్ర పాలిసెట్–2024 అర్హత పరీక్షల్లో ఎంబైపీసీలో రాష్ట్ర స్థాయిలో 34వ ర్యాంకు, ఎంపీసీ కేటగిరిలో 115వ ర్యాంకు సాధించి జిల్లాస్థాయిలో మొదటి ర్యాంకు సాధించారు. ఈ సందర్భంగా బుధవారం శ్రీచైతన్య పాఠశాల డైరెక్టర్లు మల్లెపల్లి శ్రీవిద్య, శ్రీధర్, ఏజీఎం రాజేశ్వర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ రాజశ్రీ, కో ఆర్డినేటర్ శివకోటేశ్వర్, తిరుమల్‌రెడ్డి, అకాడమీ డీన్ రంజిత్, ఇంచార్జ్ జనార్దన్‌లు సాయిచంద్రను శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా సాయిచంద్ర మాట్లాడుతూ పాలిసెట్‌లో ఉత్తమ ర్యాంకు వచ్చినప్పటికీ ఐఐటీలో కంప్యూటర్ ఇంజనీరింగ్ చదవడమే లక్ష్యమన్నారు.

చెట్లు, ముళ్లపొదల తొలగింపు

కమలాపూర్ : మండలంలోని ఉప్పల్ నుంచి భీంపల్లి వెళ్లే మార్గంలో రోడ్డు పక్కన పెరిగి ప్రమాదకరంగా ఉన్న చెట్లు, ముళ్లపొదలను స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో బుధవారం తొలగించారు. ఉప్పల్–భీంపల్లి మార్గంలో చెరువు కట్ట వెంట రోడ్డు పక్కన చెట్లు, ముళ్లపొదలు పెరిగిపోయి వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారి తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. గమనించిన ఇన్‌స్పెక్టర్ హరికృష్ణ పొక్లయినర్ సాయంతో ప్రమాదకరంగా ఉన్న చెట్లు, ముళ్లపొదలను తొలగించారు. కానిస్టేబుల్ సురేష్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



పొక్లెయినర్‌తో చెట్లు, ముళ్లపొదలను తొలగిస్తున్న పోలీసులు

టెన్త్ పరీక్షలకు ఇద్దరు హాజరు

విద్యారణ్యపురి: టెన్త్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు హనుమకొండలోని ప్రభుత్వ ప్రాక్టీసింగ్ హైస్కూల్‌లో కొనసాగుతున్నాయి. బుధవారం హిందీ పరీక్షకు 13 మంది విద్యార్థులు హాజరవ్వాల్సి ఉండగా.. ఇద్దరు మాత్రమే హాజరైనట్లు జిల్లా విద్యాశాఖ కార్యాలయం ఏసీజీఈ చలపతిరావు తెలిపారు.

పర్యావరణాన్ని పరిరక్షించాలి



హన్మకొండ: పర్యావరణాన్ని పరిరక్షించాలని తెలంగాణ గ్రాడ్యుయేషన్ అసోసియేషన్ (టీజీఏ) రాష్ట్ర అధ్యక్షుడు మర్రి యాదవరెడ్డి అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం హనుమకొండ బాలసముద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో మొక్కలు నాటారు. ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇచ్చిందన్నారు. కార్యక్రమంలో వరంగల్ అర్బన్ జెడ్పీ చైర్మన్ మారేపల్లి సుధీర్‌కుమార్, బీఆర్ఎస్ వరంగల్ పశ్చిమ కో–ఆర్డినేటర్ పులి రజనీకాంత్, నాయకులు ఉడుతల సారంగపాణి, కేశవరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, చాగంటి రమేష్, రవీందర్, దామోదర్‌రెడ్డి, బొల్లు రవి, ఖలీల్, శ్రీనివాస్, వెంకన్న, శ్రావణ్ పాల్గొన్నారు.

తపాలా బీమాతో ధీమా..!

- తక్కువ ప్రీమియం ఎక్కువ ప్రయోజనం
- పాలసీదారులకు ఆర్థిక భరోసా
- బీమాపై అవగాహన పెంచుకోవాలి

ఖిలా వరంగల్: అనుకోకుండా ప్రమాదాల్లో ఎవరైనా చనిపోతే వారిపై ఆధారపడిన కుటుంబాల పరిస్థితి దయనీయం. భార్య, భర్త మరణిస్తే వారి పిల్లల చదువులు, ఇతర అవసరాల కోసం ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఇటీవల కాలంలో ప్రమాద బీమాపై చాలా మందిలో అవగాహన పెరిగింది. వరంగల్ డివిజనల్ తపాలా శాఖ తక్కువ ప్రీమియంతో ఎక్కువ ప్రయోజనం చేకూరేలా ప్రమాద బీమా పథకాలను అందుబాటులోకి తెచ్చింది. రూ.10లక్షల నుంచి రూ.15 లక్షల వరకు ప్రమాద బీమా పాలసీలను ప్రవేశపెట్టింది. వీటిని సద్వినియోగం చేసుకుంటే తమపై ఆధారపడిన కుటుంబ సభ్యులకు ఆర్థికంగా భరోసా, ఇబ్బందులు తలెత్తకుండా చూడొచ్చు. టాటా ఏఐజీ ఇన్సూరెన్స్, తపాలా సంయుక్త ఆధ్వర్యంలో ప్రమాద బీమా పథకాలను ప్రవేశపెట్టింది. 18 నుంచి 65 ఏళ్లలోపు వారు ఈ పథకానికి అర్హులు. ఏడాదికి ఒకే సారిగా పాలసీ బెనిఫిట్స్‌ను బట్టి మూడు రకాలు రూ.399, 520, 549, ప్రీమియం చెల్లిస్తే రూ.10 లక్షలు ప్రమాద బీమా పాలసీ పొందవచ్చు. 320 చెల్లిస్తే ప్రమాద బీమా పాలసీ రూ.5 లక్షల ప్రీమియం, రూ.749 ప్రీమియం చెల్లిస్తే రూ.15 లక్షల వరకు ప్రమాద బీమా ప్రయోజనం పొందవచ్చు.

ఇన్సూరెన్స్ ప్రీమియంతో ప్రయోజనాలు..

టాటా ఏఐజీ ఇన్సూరెన్స్, తపాలాశాఖ సంయుక్త ఆధ్వర్యంలో అందిస్తున్న ప్రమాద బీమా పాలసీ 18 నుంచి 65 ఏళ్ల వయసు వారికి మాత్రమే వర్తిస్తుంది. ప్రమాదవశాత్తు మృతి చెందినా రూ.10 లక్షలు అందిస్తారు. ప్రమాదంలో శాశ్వత, పాక్షిక వైకల్యం కాలు, చేయి కోల్పోయినా పక్షవాతం కవరేజ్ రూ.10 లక్షలు, ప్రమాదవశాత్తు వైద్య ఐపీడీ రూ.60వేలు వరకు వాస్తవ క్లైమ్‌కు ఏది తక్కువైతే అది నిర్ణయించబడుతుంది. పాలసీదారు పిల్లలకు విద్య ప్రయోజనం కింద అదనంగా రూ.50వేల నుంచి రూ.లక్ష వరకు, ప్రమాదంలో గాయాలతో ఆస్పత్రిలో చేరితే వైద్య ఖర్చులకు రూ.లక్ష వరకు చెల్లిస్తారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సమయంలో రోజుకు రూ. 500ల నుంచి రూ.1000లకు , ఐసీయూలో ఉంటే రూ.1000ల నుంచి రూ.2000 వరకు అందిస్తారు. పాలసీదారు మృతి చెందితే అంత్యక్రియల ఖర్చులకు రూ.5వేల ఆర్థికసాయం పొందవచ్చు.

బీమాను సద్వినియోగం చేసుకోవాలి

తపాలాశాఖ ఆధ్వర్యంలో ప్రమాద బీమా అందుబాటులో ఉంది. ప్రీమియం ప్రారంభించిన 15 రోజుల తర్వాత నుంచి బీమా వర్తిస్తుంది. దరఖాస్తు చేసుకున్న నెల రోజుల్లో క్లైమ్ అందుతాయి. ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి.

– హనుమంత్ ఇన్‌చార్జ్, సూపరింటెండెంట్, వరంగల్ డివిజన్

సత్తా చాటిన 'అభిజ్ఞ' అకాడమీ విద్యార్థులు



ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులతో అకాడమీ డైరెక్టర్ ప్రతాప్‌గౌడ్

హన్మకొండ అర్బన్ : ఇటీవల విడుదలైన నీట్–2024 ఫలితాల్లో నగరంలోని అభిజ్ఞ మెడికల్ అకాడమీ విద్యార్థులు సత్తా చాటినట్లు అకాడమీ డైరెక్టర్ కోల ప్రతాప్‌గౌడ్ తెలిపారు. రోషిణి (509), శ్రీజ (488), లక్ష్మీ ప్రసన్న (462), సంగీత(451), ప్రవళి (443) మార్కులు సాధించడంతో పాటు పలువురు ఓపెన్ కేటగిరి, వివిధ కేటగిరిల్లో సీట్లు సాధించినట్లు తెలిపారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులను తల్లిదండ్రులు, అధ్యాపకులను డైరెక్టర్ ప్రతాప్‌గౌడ్ అభినందించారు.